GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : శుక్రవారం- ఫిబ్రవరి 09- 2024 పేజీలు : 3

## 10న బడ్జెట్ , 13 వరకు
# అసెంబ్లీ సమావేశాలు



**టి మీడియా, ఫిబ్రవరి 8,హైదరాబాద్** :తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు 2024 ఫిబ్రవరి 13 వరకు నిర్ణయించాలని బీఏసీ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయించింది. నేడు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించగా..రేపు గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ఉంటుంది. ఫిబ్రవరి 10వ తేదీన రాష్ట్ర వార్షిక బడ్జెట్ ప్రవేశపెడుతారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇవే తొలిసారి బడ్జెట్ సమావేశాలు కాగా పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఇప్పుడు ప్రతిపక్ష స్థానంలో ఉండి తొలిసారి బడ్జెట్ సమావేశాల్లో పాల్గొంటోంది. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి దూరంగా ఉన్న కేసీఆర్ ఫిబ్రవరి 10వ తేదీన అసెంబ్లీకి రానున్నారు.

# ఫెడరలిజం రక్షణకై పోరాటం



- ప్రజాస్వామ్యంలో చారిత్రాత్మకమైన రోజు
- ఇల్లు ప్రతి ఒక్కరి హక్కు.. కానుక కాదు
- దేశం గర్వించదగ్గ విజయాలు ఎన్నో సాధించాం
- ఐక్యత, లౌకికవాదాన్ని కొనసాగిద్దాం
- కేరళ సిఎం పినరయివిజయన్

**టి మీడియా, ఫిబ్రవరి 8, న్యూఢిల్లీ :** దేశంలోని ఫెడరలిజాన్ని పూర్తిగా ధ్వంసం చేస్తున్న వ్యవస్థకు వ్యతిరేకంగా కేరళ పోరాడుతోందని ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. ప్రజాస్వామ్యంలో ఫిబ్రవరి 8ని చారిత్రాత్మక దినంగా పరిగణిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్ మందిర్‌లో చేపట్టిన మహాధర్నాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ూ% దేశంలోని ఫెడరలిజాన్ని నాశనం చేసే వ్యవస్థపై కేరళ కూడా నిరసన వ్యక్తం చేస్తోందని తెలిపారు. అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన కేంద్రం.. కేరళ, ఇతర బీజేపీయేతర ప్రభుత్వాల పట్ల వివక్షాపూరిత ధోరణిని అవలంబిస్తోందని మండిపడ్డారు. మధ్యంతర బడ్జెట్ మళ్లీ రాష్ట్రాన్ని విస్మరించిందన్నారు. ప్రభుత్వ విధానాలు కేరళ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ( ప ్ బ , ా వ ం చూపుతున్నాయన్నారు.. కేరళ అనేక రంగాల్లో ఎన్నో విజయాలు సాధించిందని, కానీ కేంద్రం ఆ విజయాలను శిక్షించే విధంగా వ్యవహరిస్తుందని తెలిపారు. రాష్ట్రం యొక్క ఏ ఒక్క డిమాండ్‌ను కూడా కేంద్రం వింటున్నట్టు లేదని, ఆర్థిక సంఘం రాష్ట్ర మార్గదర్శకాలను ఆపాదించొద్దని పేర్కొన్నారు.లైఫ్ స్కీమ్ కింద నిర్మించే ఈ ఇళ్లకు సెంట్రల్ స్కీమ్ బోర్డు ఉండాలని, లేదంటే కేంద్రం నుంచి వచ్చే చిన్నపాటి కేటాయింపులు కూడా అనుమతించబోమని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తేల్చి చెప్పింది. లైఫ్ భవన్ పథకంలో భాగంగా ఈ ఏడాది జనవరి 22 వరకు 3,71,934 ఇళ్లను నిర్మించగా, 32,751 ఇళ్లకు మాత్రమే పీఎంఏవై గ్రామీణ్ నుంచి రూ.72,000 చొప్పున సాయం అందిందని వెల్లడించారు. పీఎంఏవై అర్బన్‌లో భాగంగా కేంద్రం 80,259 ఇళ్లకు రూ.1,50,000 ఇచ్చిందని, రెండు పథకాల లబ్ధిదారులకు మిగిలిన మొత్తం నాలుగు లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని పేర్కొన్నారు. మొత్తం మీద 1,13,010 కుటుంబాలు (30.38%) నామమాత్రంగా కేంద్ర సహాయం పొందాయని తెలిపారు. మిగిలిన 2,58,924 ఇళ్లను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థల ఖర్చుతో నిర్మించామని పేర్కొన్నారు. లైఫ్ మిషన్ కోసం ఇప్పటికే 17,104.87 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. 2081 కోట్లు(12.17 శాతం) మాత్రమే కేంద్రం మంజూరు చేసిందని తెలిపారు. మిగిలిన 87.83 శాతం చెల్లిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి బ్రాండింగ్‌కు సిద్ధంగా లేదని తెలిపారు. ఎందుకంటే ఇల్లు ప్రతి ఒక్కరి హక్కు.. కానుక కాదు అని తాము భావిస్తామని ముఖ్యమంత్రి అన్నారు.సమైక్యాన్ని అస్థిరపరిచేందుకు ఉద్దేశపూర్వకంగా ప్రయత్నాలు జరుగుతున్నప్పుడు దానికి వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కర్ణాటక, తమిళనాడు వంటి రాష్ట్రాలు కూడా కేంద్రానికి వ్యతిరేకంగా సమ్మె చేస్తున్నాయని తెలిపారు. కానీ ప్రధానమంత్రి దక్షిణ భారత రాష్ట్రాలు దేశ ఐక్యతకు వ్యతిరేకంగా పోరాడుతున్నాయని ఉద్దేశపూర్వకంగానే ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. ఐక్యత మరియు లౌకికవాదాన్ని కొనసాగించడానికి దక్షిణ భారత రాష్ట్రాలు ప్రయత్నిస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలోని సామాన్యులకు, మధ్యతరగతికి ఏమీ చేయరాదన్నది కేంద్ర వైఖరిగా ఉందని తెలిపారు. పోరాటాల ద్వారా ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం కూడా వినూత్న మార్గాలను అన్వేషిస్తోందని స్పష్టం చేశారు.రాష్ట్ర నిర్వహణ లోపం వల్లే ఆర్థిక భారం పడుతుందని ఓ వర్గం ఆరోపిస్తోందని, కానీ రాష్ట్రం సొంత ఆదాయంతో సహా పెరిగిందని తెలిపారు. కేంద్రం వివక్షతతో వ్యవహరిస్తున్నప్పటికీ రాష్ట్ర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకం కలగలేదన్నారు. కేరళ పన్ను ఆదాయంగా రూ.79 వసూలు చేస్తుండగా కేంద్రం రూ.21 ఇస్తోంది. అదే యూపీకి 100కి 46, బీహార్‌కు 70, కేరళకు మాత్రం 21. ఇది వివక్ష కాకపోతే ఏమిటని ప్రశ్నించారు.వరదలు, అంటువ్యాధులు వచ్చినా నిలబడి పోరాడిన చరిత్ర కేరళకు ఉందన్నారు. మానవత్వం, సౌభ్రాతృత్వాన్ని నిలబెట్టి రాష్ట్రం ప్రతి సంక్షోభాన్ని ఐక్యంగా అధిగమించిందని వెల్లడించారు. దేశం గర్వించదగ్గ విజయాలు ఎన్నో సాధించామని పేర్కొన్నారు. నీతి ఆయోగ్ యొక్క పేదరిక సూచికలో అతి తక్కువ రాష్ట్రంగా, నీతి ఆయోగ్ రూపొందించిన సుస్థిరాభివృద్ధి సూచికల ప్రకారం దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా, పబ్లిక్ అఫైర్స్ ఇండెక్స్ 2021లో నంబర్ వన్, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ యొక్క ఎక్సలెన్స్ ఇండెక్స్‌లో నంబర్ వన్, నీతి ఆయోగ్ హెల్త్ ఇండెక్స్ లో అత్యంత ఉచిత చికిత్స అందించిన రాష్ట్రంగా కేరళ నిలిచిందన్నారు. గత 8 ఏళ్లలో కేరళ లెక్కలేనన్ని విజయాలు సాధించిందని వివరించారు. ప్రభుత్వ ఆరోగ్య మంథన్ అవార్డుతో మొదలై ఇండియా టుడే నిర్వహించిన హ్యాపీనెస్ ఇండెక్స్ సర్వేలో కేరళ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అయితే కేరళను సమర్ధత నుంచి మరింత సమర్ధతకు చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం మద్దతివ్వకుండా, ఆ ప్రగతికి అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని ఆగ్రహించారు. వరదలు, అంటువ్యాధుల సమయంలో తగిన సాయం అందించకుండా అవసరాలకు వెన్నుపోటు పొడిచడమే కాకుండా అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు.గవర్నర్ ను ఉపయోగించుకుని సమస్యలు సృష్టించే పద్ధతి రాష్ట్రంలోనూ అమలవుతోందని ధ్వజమెత్తారు. రాష్ట్ర శాసనసభలను అదుపులో ఉంచుకునే ఇంపీరియల్ రెసిడెంట్‌ల మాదిరిగానే గవర్నర్ వ్యవహరిస్తున్నారన్నారు. దీని వల్ల ఫెడరలిజం, ప్రజాస్వామ్య పరిరక్షణకు న్యాయ పోరాటాలు, ప్రజా పోరాటాలు అవసరమని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను ఆమోదించకుండా రోడ్డుపై కూర్చున్న గవర్నర్కార్యకలాపాలకు కేరళ వేదికైందన్నారు.. ఛాన్సలర్‌షిప్‌ను ఉపయోగించడం వల్ల విశ్వవిద్యాలయాల పనితీరు కూడా తారుమారైందని, పాలసీ ప్రకటన చదవడానికి సమయం లేకున్నా గవర్నర్‌కు రోడ్డుపై కూర్చునే సమయం ఉందని ఎద్దేవా చేశారు.ఈ సమస్యలన్నింటినీ వివిధ మార్గాల్లో ప్రభుత్వానికి అందించామని, అన్ని విధాలా ప్రయత్నించినా ప్రత్యామ్నాయం లేకపోవడంతో ఇంత పోరాటానికి దిగామని తెలిపారు. వివక్షకు వ్యతిరేకంగా మౌనంగా ఉండలేమని ముఖ్యమంత్రి విజయన్ అన్నారు. సమ్మెలో పాల్గొని మద్దతు తెలిపిన వారందరికీ ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

# పలు స్కూళ్లకు బాంబు బెదిరింపులు..
## -పాఠశాలలు మూత



**టి మీడియా, ఫిబ్రవరి 8,చెన్నై:** తమిళనాడు రాజధాని చెన్నైలోని పలు స్కూళ్లకు గురువారం (ఫిబ్రవరి 8) బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. చెన్నై నగరంలోని మొత్తం ఐదు పాఠశాలలకు గురువారం బాంబు బెదిరింపు ఈ-మెయిల్స్ వచ్చాయి. దీంతో అప్రమత్తమైన సంబంధిత స్కూల్ యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం విద్యార్థులు, సిబ్బందిని తక్షణమే ఇళ్లకు పంపించారు. అనంతరం ఆయా పాఠశాలలను మూసివేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు డిస్పోజల్ స్క్వాడ్‌లతో పాఠశాలలకు చేరుకుని తనిఖీలు చేపట్టారు.జేజే నగర్, ఆర్ఏ పురం, అన్నానగర్, గోపాలపురం, పరిముణా ప్రాంతాల్లోని 5 ప్రైవేట్ స్కూళ్లకు గుర్తు తెలియని వ్యక్తి నుంచి బాంబు బెదిరింపు ఈమెయిల్స్ వచ్చాయి. తల్లిదండ్రులతో విద్యార్థులను తరలించిన అనంతరం బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టాయి.

మిగతా 2 లో



## రైతులు పార్లమెంట్
# ముట్టడికి యత్నం..
### -ఢిల్లీలో ఉద్రిక్తత

**టి మీడియా, ఫిబ్రవరి 8,ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీ శివార్లలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నోయిడా , గ్రేటర్ నోయిడా పరిధిలోని రైతులు పార్లమెంట్ ముట్టడికి బయల్దేరడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. భారీ సంఖ్యలో బలగాలను మోహరించారు. ర్యాపిడ్ యాక్షన్ బృందాలు కూడా రంగంలోకి దిగాయి. ప్రతిఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసి నగరంలోకి అనుమతిస్తున్నారు. ఈక్రమంలో భారీగా ట్రాఫిక్ జామ్ఏర్పడింది. వేలాది వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఊహించని పరిణామాలు ఎదురైతే ఎదుర్కొనేందుకు వీలుగా అల్లర్ల నియంత్రణ వాహనాలను, జల ఫిరంగులను పోలీసులు సిద్ధం చేసి ఉంచారు.డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటుచేశారు. రైతులు గుమిగూడకుండా వారిని అడ్డుకుంటున్నారు. ఢిల్లీలో ఇంత భారీస్థాయిలో ఆందోళన చేపట్టేందుకు రైతులు సిద్ధమవడం గత మూడేళ్లలో ఇదే తొలిసారి. ఇంతకుముందు హరియాణా ఉత్తర్‌ప్రదేశ్,పంజాబ్ రాష్ట్రాలకు చెందిన రైతులు ఢిల్లీ శివార్లలో రోడ్లను దిగ్బంధించి నిరసన చేపట్టిన సంగతి తెలిసిందే. ప్లాట్లుగా అభివృద్ధి చేస్తామని నమ్మించి తమ భూమిని స్థానిక ప్రభుత్వాలు దోచుకున్నాయని, తగినంత పరిహారం చెల్లించలేదని నోయిడా, గ్రేటర్ నోయిడా ప్రాంత రైతులు గత కొంతకాలంగా ఆందోళనలు చేస్తున్నారు. తాజాగా వారంతా పార్లమెంట్ ముట్టడికి బయల్దేరారు.

సమాచారం అందుకున్న నోయిడా పోలీసులు.. ఢిల్లీలోకి ప్రవేశించకముందే వారిని అడ్డుకున్నారు. ఈ ఆందోళనల ముసుగులో కొన్ని సంఘ విద్రోహశక్తులు హింసకు పాల్పడే అవకాశం ఉందని, రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని, వెంటనే అక్కడినుంచి వెళ్లిపోవాలని పోలీసు ఉన్నతాధికారులు హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు మంగళవారం హర్యానా, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన రైతులు ఢిల్లీకి ట్రాక్టర్ మార్చ్ నిర్వహించాలని నిర్ణయించారు. కనీస మద్దతు ధరపై చట్టం తీసుకురావాలని, రైతులకు పింఛను, పంటబీమా, 2020 ఆందోళనల్లో రైతులపై పెట్టిన కేసులు కొట్టివేయాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈనేపథ్యంలో మునుపటి పరిస్థితులు పునరావృతం కాకుండా హరియాణా, పంజాబ్ పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. గత ఆందోళనల్లో క్రియాశీలంగా పని చేసినవారిని అదుపులోకి తీసుకుంటున్నారు. ఆయా రాష్ట్రాల సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి.. రాజధానిలోకి రైతులు ప్రవేశించకుండా అడ్డుకుంటున్నారు. అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో ఇసుకబస్తాలతో గోడలు, సిమెంట్ బారికేడ్లు ఏర్పాటుచేశారు. ఆందోళనలో పాల్గొనేందుకు ఢిల్లీ వెళ్లాలని ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు.

# కాంగ్రెస్‌లో చేరిన కేటీఆర్ సన్నిహితుడు

**టి మీడియా, ఫిబ్రవరి 8,హైదరాబాద్ :** జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ కార్పోరేటర్ బాబా ఫసియుద్దీన్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. ఆయన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సన్నిహితుడు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్‌తో విభేదాల కారణంగా ఆయన బీఆర్ఎస్‌ను వీడినట్లుగా చెబుతున్నారు. గురువారం సాయంత్రం కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.



బాబా ఫసియుద్దీన్ బీఆర్ఎస్ అధినేతకు రాజీనామా లేఖను పంపించారు. పార్టీ కోసం ఇరవై రెండేళ్లుగా సైనికుడిలా పని చేశానని పేర్కొన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులకు రక్షణ కరువైందని లేఖలో పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో పార్టీ అనుసరించిన విధానాలు తనకు నచ్చలేదని పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పని చేశానని.. అలాంటి తనకు కొంతమంది నాయకులు రాజకీయ భవిష్యత్తు లేకుండా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోలేదని.. పైగా వారికే మద్దతివ్వడం తనను బాధించిందన్నారు.

# కోడికత్తి శ్రీనుకు ఏపీ హైకోర్టులో ఊరట



**టి మీడియా, ఫిబ్రవరి 8, విజయవాడ** :ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్మోహన్ రెడ్డిపై కోడికత్తితో దాడి చేసిన కేసులో నిందితుడిగా ఉన్న జనపల్లి శ్రీనివాస్‌కు హైకోర్టులో ఊరట దక్కింది. నిందితుడు జనపల్లి శ్రీనివాస్ కు బెయిల్ మంజూరు చేసింది ఏపీ హైకోర్టు. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తున్నట్లు హైకోర్టు వివరించింది. కేసు వివరాలు మీడియాతో మాట్లాడొద్దని, ర్యాలీలు, సభల్లో పాల్గొనవద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. హైకోర్టు తీర్పుపై దళిత, పౌర సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయిఐదేళ్లుగా జైలులోనే ఉన్నాడు శ్రీనివాస్. విశాఖ సెంట్రల్ జైలులో ఆయన దీక్ష చేసినట్లు ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. తనకు న్యాయం చేయాలని కోరాడు. సీఎం జగన్ వచ్చి సాక్ష్యం చెప్పాలని అన్నాడు. శ్రీనివాస్‌కు మద్దతుగా ఆయన తల్లి సావిత్రమ్మ, సోదరుడు సుబ్బరాజు

కూడా ఇటీవల దీక్ష చేశారు

**టి మీడియా, ఫిబ్రవరి 8,హైదరాబాద్ :** బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ సర్కార్ కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఆరోపిస్తున్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నేత కేసీఆర్ చాంబర్‌ను కాంగ్రెస్ సర్కార్ మార్చేయడమే దీనికి నిదర్శనం అంటున్నారు. ఏళ్ల తరబడి ప్రతిపక్ష నేతకు ఇస్తున్న కార్యాలయాన్ని కాకుండా చిన్న రూమ్‌ను కేటాయించడంపై మండిపడుతున్నారు. మొదటి అసెంబ్లీ సమావేశాల్లో కేటాయించిన చాంబర్‌ను రెండో సమావేశాల్లోపే ఎందుకు మార్చారని ప్రశ్నిస్తున్నారు. ఇన్నర్ లాబీలో ఉన్న ప్రతిపక్ష నేత కార్యాలయాన్ని ఇప్పుడు ఔటర్ లాబీలోని చిన్న గదిలోకి మార్చడంపై నిరసన తెలుపుతున్నారు. ఈ విషయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఉద్దేశపూర్వకంగానే కేసీఆర్

# కేసీఆర్ చాంబర్ మార్చేసిన ప్రభుత్వం

## భగ్గుమన్న బిఆర్ఎస్ నేతలు

చాంబర్‌ను మార్చారంటూ అసెంబ్లీ లాబీలో చర్చ జరుగుతోంది. బీఆర్ ఎస్ ఎమ్మెల్యేల అభ్యంతరం39 మంది ఎమ్మెల్యేలున్న ప్రతిపక్ష నేతకు చిన్న గది కేటాయించడంపై బీఆర్ఎస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇదే విషయంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసి తమ అభ్యంతరాలను తెలిపారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. గతంలో ఉన్న ప్రతిపక్ష కార్యాలయం కంటే ఇప్పుడు ఇచ్చినది చాలా చిన్నదిగా ఉందన్నారు. ప్రతిపక్ష నేతను అవమానించేలా ప్రభుత్వ చర్య ఉందని విమర్శించారు. దీనిపై స్పీకర్‌కు విన్నవించినట్టు తెలిపారు.



## బస్సులో అసెంబ్లీకి వచ్చిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



**టి మీడియా, ఫిబ్రవరి 8, హైదరాబాద్:** తెలంగాణ బడ్జెట్ సమావేశాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాల కోసం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆర్టీసీ బస్సులో ప్రయాణించి వచ్చారు. నాంపల్లిలో బస్ ఎక్కిన వెంకట్ అసెంబ్లీ వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంపై మహిళలు సానుకూలంగా స్పందించారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు మాత్రమే ఉచితం. కాబట్టి ఎమ్మెల్సీ వెంకట్ కండక్టర్‌కు డబ్బులు ఇచ్చి టికెట్ కూడా తీసుకున్నారు. వెంకట్ గన్ పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరవీరుల ఆశీస్సులతోనే తాను ఈ స్థాయికి ఎదిగానన్నారు. విద్యార్థుల పక్షాన చేసిన పోరాటాన్ని గుర్తించి వారికి ప్రతినిధిగా తనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర అగ్రనాయకులు శాసన మండలికి పంపించారని పేర్కొన్నారు. తాను విద్యార్థులు యువకుల పక్షాన పోరాటం చేశానని బల్మూరి వెంకట్ తెలిపారు. ఇప్పుడు ఆ యువ'కులం' సమస్యలు తీర్చడానికి తన వంతు కృషి చేస్తానని అమరవీరుల సాక్షిగా హామీ ఇస్తున్నానన్నారు. విద్యార్థులు, యువకులు ఎలాంటి సమస్య వున్నా తన దృష్టికి తీసుకు రావొచ్చునన్నారు. ఎప్పటికీ తన కులం యువ'కులమే' అన్నారు. ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు.

## కవిత మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుఉన్నాయ్

**-మంత్రి కొండా సురేఖ**

**కౌంటర్**



**టి మీడియా, ఫిబ్రవరి 8,హైదరాబాద్:** కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన విమర్శలపై మంత్రి కొండా సురేఖ కౌంటర్ ఇచ్చారు. ఆమె మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి మాట్లాడారు."బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ యువతకు న్యాయం చేయలేదు. వారి భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారు. మా ప్రభుత్వం వచ్చి రెండు నెలలు కూడా పూర్తి కాలేదు. రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన వాళ్లు ఇప్పుడు మాపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉంది. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌గా మహేందర్‌రెడ్డి నియామకం జరిగి రెండు వారాలే అయింది. 36 ఏళ్లుగా ఆయన వివిధ హోదాల్లో పనిచేశారు. ఆయన ఏమైనా లిక్కర్ స్కాం చేశారా? పేపర్లు లీక్ చేశారా? అవినీతి మరకే ఉంటే మీ ప్రభుత్వంలో డీజీపీగా ఎందుకు కూర్చోబెట్టారు? సింగరేణి నిధులను సిరిసిల్ల, గజ్వేల్‌కు తరలించుకుపోయిందెవరు? నిరుద్యోగుల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చే బాధ్యతను మేం తీసుకుంటాం. మాట నిలబెట్టుకుంటామనే మాపై అక్కసుతో విమర్శలు చేస్తున్నారు" అని కొండా సురేఖ అన్నారు.

## ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా




**టి మీడియా, ఫిబ్రవరి 8,అమరావతి :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. సమావేశా ల్లో గురువారం చివరి రోజు ఏపీ సీఎం వైఎస్ జగన్ బడ్జెట్‌పై, ప్రతిపక్ష పార్టీల వ్యవహారం పై సుదీర్ఘంగా మాట్లాడారు. ఈనెల 5న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల్లో మొత్తం 9 బిల్లులకు ఆమోద ముద్ర వేశారు. మూడురోజుల పాటు కొనసాగిన సమావేశాల్లో ప్రతిపక్ష టీడీపీ సభ్యులు అధికార వైసీపీ ప్రభుత్వ తీరును ఎండగడుతూ స్పీకర్ పోడియంను చుట్టుముట్టి ఆందోళన నిర్వహించారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై పరిష్కరించడంతో జగన్ ప్రభుత్వం విఫలమైందంటూ నిరసన తెలిపారు. ఈనెల 5 న గవర్నర్ ప్రసంగంతో మొదలైన అసెంబ్లీ సమావేశాలు రెండో రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ కొనసాగింది. మూడోరోజు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.



## మంత్రి శ్రీధర్ అభ్యంతరం

**-బిఎసి నుంచి హరీష్ నిష్క్రమణ**

**టి మీడియా, ఫిబ్రవరి 8,హైదరాబాద్ :** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నేటి నుంచి ప్రారంభం అయ్యాయి. గవర్నర్ ప్రసంగం అనంతరం రేపటికి సభ వాయిదా పడింది..అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతను బీఏసీ సమావేశం నిర్వహించారు..బీఏసీ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, కడియం శ్రీహరి, అక్బరుద్దీన్ ఓవైసీ, మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అయితే బీఏసీ సమావేశానికి కేసీఆర్ బదులుగా హరీష్ రావు రావడంపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తన బదులుగా హరీష్ రావు బీఏసీకి వస్తారని ముందే కేసీఆర్ స్పీకర్ కు సమాచారం ఇచ్చారని హరీష్ తెలిపారు.. అయినా శ్రీధర్ బాబు అభ్యంతరం చెప్పడంతో బీఏసీ నుంచి హరీష్ రావు బయటకు వచ్చేశారు.

**ముందే అనుమతి తీసుకున్నా : హరీష్ రావు**

బీఏసీ నుంచి బయటకు రావడంపై మాజీ మంత్రి హరీష్ రావు క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డిలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ, స్పీకర్ అనుమతితోనే బీఏసీకి వెళ్లానన్నారు. బీఏసీకి వెళ్లడంపై అధికార పార్టీ సభ్యులు అభ్యంతరం తెలిపారని వారు అభ్యంతరం తెలపడంతో వారి విజ్ఞతకు వదిలేసి బయటకు వచ్చేశానన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి కనీసం మంత్రులు కూడా వెళ్లడం లేదన్నారు.

## గాయత్రి జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్ వెల్ డే సంబురాలు

**టీమీడియా, ఫిబ్రవరి 8, పెద్దపల్లి:** గాయత్రి జూనియర్ కళాశాలలో గురువారం ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రథమ సంవత్సర విద్యార్థులు వీడుకోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా " గాయత్రి" విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ , ప్రిన్సిపల్ సురేష్, వెంకట్ జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థి దశలో మీరు మంచి విజయం సాధించినట్లయితే ఉన్నతమైన విద్యకై అర్హత పొంది మంచి ఉద్యోగ స్థాయిలో నిలిచి మీ కళాశాలకు, అధ్యాపకులకు, మరియు మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని చెప్పారు. అంతేకాక మార్చిలో జరిగే ఎగ్జామ్స్ కి అందరూ బాగా చదివి ఉత్తీర్ణత సాధించాలి అని అన్నారు. తరువాత విద్యార్థిని విద్యార్థులు రంగు రంగుల డ్రెస్సులతో ఆటపాటలతో పలువురిని ఆనంద పరిచేలా సాంస్కృతిక కార్యక్రమాలతో ఒకరికి ఒకరు వీడుకోలు చెప్పుకుంటూ డాన్స్ లతో ఆనందంతో ఉత్సహ పరిచారు. కళాశాలలో నిర్వహించినటువంటి ఆటల పోటీలలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కాలం చెల్లిన ఔషదం

**-బీఆర్ఎస్ గురించిప్రజలు ఆలోచించడం మానేశారు**

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**టి మీడియా, ఫిబ్రవరి 8,హైదరాబాద్ :** కేసీఆర్, బీఆర్ఎస్ గురించి ప్రజలు ఆలోచించడం మానేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.లి గవర్నర్ ప్రసంగానికి రాలేదంటేనే కేసీఆర్ బాధ్యత అర్థం అవుతోందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ కాలం చెల్లిన ఔషధమనిలి పేర్కొన్నారు. చెప్పారు. కాళేశ్వరంపై విచారణకు సిట్టింగ్ జడ్జిని ఇవ్వలేమని హైకోర్టు చెప్పిందన్నలి రేవంత్ రెడ్డి, విశ్రాంత జడ్జితో విచారణ జరిపించుకోవాలని చెప్పారని వెల్లడించారు. హైకోర్టు చెప్పిన అంశంపై మంత్రివర్గంలో లేదా అసెంబ్లీలో చర్చిస్తామని వివరించారు. మరోవైపు బీఏసీ సమావేశానికి కేసీఆర్ స్థానంలో హరీశ్ రావు వెళ్లడంపై సీఎం రేవంత్ స్పందించారు. బీఏసీ సమావేశానికి అందులోని సభ్యులే రావాలనిలి స్పష్టం చేశారు. రేపు హిమాన్షు (కేటీఆర్ తనయుడు) కూడా వస్తానంటే ఎలాలి అని ఎద్దేవా చేశారు. ఐదేళ్లపాటు శాసనసభ వ్యవహారాల మంత్రిగా చేసిన హరీశ్ రావుకు ఆ మాత్రం అవగాహన లేదా?లి అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రతిపక్ష హోదా నేతకు గది కేటాయింపుపైనా రేవంత్ మాట్లాడారు. గది మార్పు స్పీకర్ నిర్ణయమనిలి తెలిపారు. అసెంబ్లీలో కులగణన తీర్మానం ఉంటుందని, అంశాలు చర్చించాల్సిన అవసరం ఉందనుకుంటే సభాపతి సభ నిర్వహణ కాలం పొడిగించవచ్చని చెప్పారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను గత ప్రభుత్వం అప్పగించిందని ఆరోపించారు. సాగర్‌ను జగన్ పోలీసులతో ఆక్రమించినా కేసీఆర్ ఎందుకు పట్టించుకోలేదనిలి నిలదీశారు. ఏపీ వాలాలు ప్రతి రోజు 12.5 టీఎంసీలను తీసుకెళ్తుంటే కేసీఆర్ అడ్డుకోలేదని ధ్వజమెత్తారు. బేసిన్‌లు లేవు భేషజాలు లేవని కేసీఆర్ అన్నారు. అక్కడే ఆయన కమిట్‌మెంట్ ఏంటో తెలిసిపోతోంది. కృష్ణా బేసిన్‌లో బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించారు. మా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉంది. ఆరుగ్యారంటీలు తప్పకుండా అమలు చేస్తాం. త్వరలోనే మరో రెండు గ్యారంటీలు అమల్లోకి వస్తాయి. గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్ గ్యారంటీల అమలుపై తీవ్రంగా కసరత్తు చేస్తున్నాం. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. సీఎంగా నేను కేసీఆర్‌ను కూడా కలుస్తాను.లి విజయ్‌సాయి రెడ్డి నాన్ సీరియస్ పొలిటీషియన్. అలాంటి వాళ్లను పట్టించుకోవాల్సిన అవసరం లేదు." అని సీఎం రేవంత్ అన్నారు.

# త్వరలోనే మరో రెండు గ్యారెంటీలు అమలు

**-ఎకో ఫ్రెండ్లీ టూరిజం హబ్‌గా హుస్సేన్‌సాగర్**

**-గవర్నర్ ప్రసంగంలో తమిళిసై వెల్ల**



**టి మీడియా, ఫిబ్రవరి 8, హైదరాబాద్ :** బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. గురువారం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగించారు. ముందుగా కాళోజీ కవితతో ప్రసంగాన్ని ప్రారంభించిన గవర్నర్ తమిళిసై.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కంచెను తొలగించారన్నారు. ప్రగతిభవన్.. ప్రజాభవన్‌గా అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా త్వరలో మరో రెండు గ్యారంటీలను అమలు చేస్తామని వెల్లడించారు. అర్హులకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామని చెప్పారు. రైతులు, మహిళలు, యువతకు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉన్నాం. దశాబ్దకాంలో నష్టపోయిన సంస్థలను తిరిగి కోలుకునేలా చేస్తాం అని తన ప్రసంగంలో పేర్కొన్నారు.ప్రజావాణి ద్వారా ప్రభుత్వం ప్రజా సమస్యలను తెలుసుకుంటోంది. తద్వారా కోటి 80 లక్షల దరఖాస్తులు వచ్చాయన్న విషయాన్ని మరోసారి సభలో ప్రస్తావించారు. ఇంటర్నెట్ కనీస అవసరంగా గుర్తించి అందించే ప్రయత్నం చేస్తున్నాం. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేస్తున్నాం. మూసీని అభివృద్ధి చేసి ఉపాధి కల్పిస్తాం అని కాంగ్రెస్ పేర్కొన్న అంశాలను శాశసభలో చదివి వినిపించారు. దేశానికి హైదరాబాద్‌ను ఏఐ రాజధానిగా మార్చే ప్రయత్నం చేస్తున్నాం. కొత్తగా రూ.40వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరినట్లు పేర్కొన్నారు. చిన్న పరిశ్రమల అభివృద్ధి కోసం కొత్త ఎంఎస్ఎంఈ పాలసీ అందుబాటులోకి తేనున్నట్లు వివరించారు. ఎకో ఫ్రెండ్లీ టూరిజం హబ్‌గా హుస్సేన్‌సాగర్, లక్నవరంలను తీర్చిదిద్దుతామని చెప్పారు.ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ద్వారా మహిళలు ఇప్పటి వరకు 15 కోట్ల ట్రిప్పులు ప్రయాణించినట్లు వెల్లడించారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా 2 లక్షల ఉద్యోగాల భర్తీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టంచేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులను భారీ స్థాయిలో చేపడుతామన్నారు. మూసీ నది మరోసారి హైదరాబాద్ జీవనాడిగా మారుతుందన్నారు. పాలమూరు-రంగారెడ్డి వంటి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ధరణి కమిటీ ద్వారా భూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. దేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ (ఐఏ)కి ప్రధాన కేంద్రంగా హైదరాబాద్‌ని అభివృద్ధి చెస్తామన్నారు. 50 నుంచి 100 ఎకరాల విస్తీర్ణంలో ఏఐ సిటీని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

### పార్లమెంట్ చారిత్రక ఘటనల్లో...

# భాగస్వామ్యం కావడం నా అదృష్టం.

**-మరో అవకాశం ఇస్తే మళ్లీ.. మీ ముందుకు.**

**- రాజ్యసభ లో ఎంపీ వద్దిరాజు వీడ్కోలు ఉపన్యాసం**



**టి మీడియా, ఫిబ్రవరి 8,న్యూఢిల్లీ:** రాజ్యసభ సభ్యుడిగా తన పదవీ కాలంలో.. చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పలు ఘటనల్లో భాగస్వామ్యం కావడం తన అదృష్టమని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఇలాంటి అదృష్టం కల్పించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు ఆజన్మాంతం రుణపడి ఉంటానని చెప్పారు. గురువారం రాజ్యసభ లో పదవీకాలం పూర్తయ్యే సభ్యులకు సభ వీడ్కోలు పలికింది. రిటైరయ్యే సభ్యులందరికీ.. ఛైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ మాట్లాడే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ముగింపు ఉపన్యాసం ఇచ్చారు. తమ పార్టీ అధినేత కేసీఆర్ కు ధన్యవాదాలు తెలుపుతూ తన ఉపన్యాసాన్ని మొదలు పెట్టిన రవిచంద్ర.. పదవీకాలంలో సహకరించిన అప్పటి, ప్రస్తుత రాజ్యసభ ఛైర్మన్లు వెంకయ్య నాయుడు, జగదీప్ ధన్ ఖడ్, పార్లమెంటరి పార్టీ నేత కే. కేశవరావు, పెట్రోలియం సహజవాయువు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ రమేష్ బిధూరి తదితరులకు రవిచంద్ర కృతజ్ఞతలు చెప్పారు. సభలో ఆయన మాట్లాడుతూ.. ఇరవై నెలల తన పదవీకాలంలో అటు పాత పార్లమెంట్, ఇటు కొత్త పార్లమెంట్ భవనాల్లో కూర్చునే అవకాశం దొరకడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు ఇదే సమయంలో రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికలు రావడం.. అందులో ఓటు వేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. అనేక దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న.. మహిళా రిజర్వేషన్ బిల్లు పై ఇక్కడే ఇదే సభలో మా పార్టీ తరపున మాట్లాడే అవకాశం రావడం చారిత్రక సంఘటనగా భావిస్తున్న. ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టంలోని.. సమ్మక్క- సారలమ్మ గిరిజన యూనివర్సిటీ నా హయాంలో మంజూరు కావడం మరిచిపోలేని నేపథ్యం..అదే చట్టంలో పేర్కొన్న విధంగా.. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ లోని ఏదైనా ఒక సాగునీటి ప్రాజెక్టు కు జాతీయ హోదా కల్పించాలని, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం హామీల అమలుపై దృష్టి సారించాలని.. బీసీ రిజర్వేషన్ బిల్లును అమలు పర్చాలని.. ప్రధాని నరేంద్ర మోడీ ని కోరారు. కేంద్రం నుంచి నిధుల మంజూరులో రాష్ట్రానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తూ.. చివరలో.. అధినేత కేసీఆర్ మళ్లీ తనను ఆశీర్వదిస్తే.. ఇదే సభలో తిరిగి అడుగిడుతానని ఆశాభావం వ్యక్తం చేస్తూ.. వద్దిరాజు రవిచంద్ర తన ఉపన్యాసాన్ని ముగించారు.

# యుపిఎ పాలనలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం

**-మోడీ పాలనలో బలమైన ఆర్థిక వ్యవస్థ**



**టీ మీడియా, ఫిబ్రవరి 8 ,న్యూఢిల్లీ :** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ భారత ఆర్థిక వ్యవస్థపై శ్వేతపత్రం ప్రవేశపెట్టారు. యూపీఏ ప్రభుత్వం, ఎన్డీయే ప్రభుత్వ పనితీరును పోల్చారు. 2004లో ఆరోగ్యకరమైన ఆర్థిక వ్యవస్థ వారసత్వంగా యూపీఏ ప్రభుత్వానికి వచ్చిందని, 2014లో తాము అధికారం చేపట్టిన తర్వాత ఎదురైన సంక్షోభాలను డాక్యుమెంట్‌లో ఆమె ప్రస్తావించారు. 2014లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థ దుర్భలమైన స్థితిలో , ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉందని పేర్కొన్నారు. ఆర్థిక దుర్వినియోగం, ఆర్థిక క్రమశిక్షణారాహిత్యం ఉందని, ఇది సంక్షోభ పరిస్థితి అని శ్వేతపత్రంలో వివరించారు..మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వేసిన బలమైన ఆర్థిక పునాదులను, సంస్కరణల వేగాన్ని వినియోగించుకోవడంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ విఫలమైందని ఆరోపించారు. దశాబ్ధ కాలాన్ని ఆర్థిక సుస్థిర కోసం ఉపయోగించుకోలేదని విమర్శించారు.. యూపీఏ ప్రభుత్వంలో నాయకత్వ సంక్షోభం ఉందని, ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌ని చింపివేయడం సిగ్గుచేటని రాహుల్ గాంధీని ఉద్దేశించి అన్నారు.యూపీఏ అధికారం చేపట్టినప్పుడు భారత్ వృద్ధి రేటు 8 శాతం ఉందని, 1991 ఆర్థిక సంస్కరణల క్రెడిట్ తీసుకోవడంలో విఫలమైన యూపీఏ నాయకత్వం, 2004లో వాటిని పూర్తిగా విడిచిపెట్టిందని శ్వేతపత్రంలో పేర్కొన్నారు . యూపీఏ ప్రభుత్వ హయాంలో రెండంకెల ద్రవ్యోల్బణం, ప్రభుత్వ ఆర్థిక నిర్వహణా లోపాలను, విదేశీ మారకద్రవ్య సంక్షోభాలతో పాటు ఇతర వైఫల్యాలను శ్వేతపత్రంలో హైలెట్ చేశారు. 2004-2014 మధ్య సగటు వార్షిక ద్రవ్యోల్బణం రేటు దాదాపు 8.2% అని శ్వేతపత్రం పేర్కొంది, అధిక ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి యుపిఎ ఏమీ చేయలేదని తేల్చి చెప్పారు.. యూపీఏ హయాంలో కామన్వెల్త్, 2జీ కుంభకోణాలను జరిగాయన్నారు. ఎన్డీయే ప్రభుత్వం 4 జీ ద్వారా ప్రజలు విస్తృత కవరేజీ అందిస్తోందని, జీ20 వంటి సమావేశాలను అత్యుత్తమంగా నిర్వహించినట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని చెప్పారు. ఇండియా వద్ద రికార్డు స్థాయిలో 620 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు ఉన్నాయని తెలిపింది.

## రాజారాం పల్లె గ్రామ వ్యవస్థాపకుడు రాజారాం పటేల్ జయంతి వేడుకలు

**టీ మీడియా, ఫిబ్రవరి 8, ఎండపల్లి :** మండలం లోని రాజారాం పల్లి గ్రామ వ్యవస్థాపకుడు రాజారాం పటేల్ జయంతి సందర్భంగా ఆయా గ్రామాల నాయకులు అధికారులు ప్రజలు ఘనంగా జయంతి వేడుకలో పాల్గొన్నారు. జయంతి సందర్బంగా గ్రామ ప్రజలకు ఉచిత మెడికల్ క్యాంపు ను తన వంశీయులు నిర్వహించారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామ ప్రజలు వినియోగించుకున్నారు. ఈ క్యాంప్ లొ 150 మందికి రక్త పరీక్షలు ఈసీజీలు చెసారు వీరికి వారి రుగ్మాతాలను బట్టి మందులు పంపిణి చెసారు. ఈ కార్యక్రమంలొ మండల తహసీల్దార్ మెండి ఉదయ్ కుమార్,ఎంపీడీవో సంజీవ రావు, రాజారాంపటేల్ వంశీయులు రాజారాం రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి, శైలేందర్ రెడ్డి, విజయ మోహన్ రెడ్డి,చంద్ర రెడ్డి,వెంకట్ రెడ్డి లచ్చి రెడ్డి, పాల్గొన్నారు.



# పలు స్కూళ్లకు బాంబు బెదిరింపులు..

**-పాఠశాలలు మూత**

**టి మీడియా, ఫిబ్రవరి 8,చెన్నై:** తమిళనాడు రాజధాని చెన్నైలోని పలు స్కూళ్లకు గురువారం (ఫిబ్రవరి 8) బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. చెన్నై నగరంలోని మొత్తం ఐదు పాఠశాలలకు గురువారం బాంబు బెదిరింపు ఈ-మెయిల్స్ వచ్చాయి. దీంతో అప్రమత్తమైన సంబంధిత స్కూల్ యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం విద్యార్థులు, సిబ్బందిని తక్షణమే ఇళ్లకు పంపించారు. అనంతరం ఆయా పాఠశాలలను మూసివేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు డిస్పోజల్ స్క్వాడ్‌లతో పాఠశాలలకు చేరుకుని తనిఖీలు చేపట్టారు.జేజే నగర్, ఆర్ఏ పురం, అన్నానగర్, గోపాలపురం, పరిముణా ప్రాంతాల్లోని 5 ప్రైవేట్ స్కూళ్లకు గుర్తు తెలియని వ్యక్తి నుంచి బాంబు బెదిరింపు ఈమెయిల్స్ వచ్చాయి. తల్లిదండ్రులతో విద్యార్థులను తరలించిన అనంతరం బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టాయి. ఇప్పటివరకు ఎలాంటి అనుమానాస్పద వస్తువులు, పేలుడు పదార్థాలు సంబంధిత స్కూళ్లలో లభ్యంకాలేదని పోలీసులు తెలిపారు. ప్రజలు భయాందోళన చెందవద్దని, ఈమెయిల్స్ పంపిన నిందితుడిని గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పోలీసులు తెలిపారు. బాంబు బెదిరింపు మెయిల్ పంపిన పాఠశాలల్లో డీఏవీ గోపాలపురంలోని చెన్నై పబ్లిక్ స్కూల్, ప్యారీస్‌లోని సెయింట్ మేరీస్ స్కూల్ కూడా ఉన్నాయి. ఇటీవల బెంగళూరులోనూ పలు పాఠశాలలకు ఇదే మాదిరి బాంబ్ బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే. గత యేడాది డిసెంబరులో ఒకే రోజు ఏకంగా 68 పాఠశాలలను బాంబు బెదిరింపు ఈమెయిల్ పంపించారు. పోలీసులు ఆయా పాఠశాలల్లో తనిఖీలు చేపట్టగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. దీంతో అవి నకిలీ బెదిరింపులని పోలీసులు నిర్ధారించారు.



## క్రీడలు ఆరోగ్యంతో పాటు మానసిక ఆందోళన తగ్గిస్తుంది

**- టిపిసిసి మెంబెర్ తాటి పత్రి శైలందర్ రెడ్డి**

**- క్రికెట్ టీం జట్టుకు జెర్సీ టి షర్ట్స్ అందజేత**

**టీ మీడియా, పిబ్రవరి 8, ఎండపల్లి :** మండలంలోని కొండాపూర్ గ్రామంలో టిపిసిసి మెంబెర్ తాటి పర్తి శైలందర్ రెడ్డి కొండాపూర్ క్రికెట్ టీం యూత్ సభ్యులకు జెర్సీ టీషర్ట్స్ అందజేశారు. ఈ సందర్బంగా శైలందర్ రెడ్డి మాట్లాడుతూ ఆటలు అడటం వలన ఆరోగ్యానికి చాల మంచిదని నిత్యం ఆరోగ్యంగా ఉంటారని, మానసిక ఒత్తిడి తగ్గుతుందని ప్రతి ఒక్కరు ఏదో ఒక క్రిడలో పాల్గొనాలని అన్నారు. విద్యార్థులు కాకుండా ఎవ్వరైనా ఆటల పోటీలో పాల్గొనాలని అన్నారు. క్రికెట్ టీం సభ్యులు పోటీలలో విజయం సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని వారికి సూచించారు. క్రికెట్ టీమ్ సభ్యలకు ప్రోత్సాహకరంగా ఉండాలని జెర్సీ టి షర్ట్స్ అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఉద్యోగులకు వేతనాలు వెంటనే చెల్లించాలి

**- కామనురు శ్రీనివాసులురెడ్డి**

**టి మీడియా, ఫిబ్రవరి 8, కడప (ఏపీ ):** రాష్ట్ర కమిటి పిలుపు లో భాగంగా విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు విద్యుత్ ఉద్యోగులు విద్యుత్ భవన్ ఎదురుగా మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర చైర్మన్ పి. సుదర్శన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి,వి సుబ్బి రెడ్డి, కామనురు శ్రీనివాసులురెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసంగిస్తూ విద్యుత్ సంస్థలో ఖాళీగా ఉన్న పోస్టులు కాంట్రాక్టు కార్మికులతోనే భర్తీ చేయాలని, ఉద్యోగులపై ఒత్తిడి తగ్గించేందుకు వెంటనే నియామకాలు చేపట్టాలని కోరారు. కాంటాక్ట్ కార్మికుల నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హామీ మేరకు కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. డిస్కాం అధ్యక్షులు యన్.శివశంకర్ మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం ప్రభుత్వం పూర్తిగా వైపల్యం చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహా ధర్నా కార్యక్రమానికి వందల్లో కార్మికులు ఉద్యోగులు పాల్గొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నాయబ్ రసూల్, మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యుత్ ఉద్యోగులు పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగ సుబ్బయ్య శ్రీహరి డివిజన్ నాయకులు మైదుకూరు డివిజన్ నాయకులు రామ్మోహన్ నాగమల్లయ్య రాజంపేట డివిజన్ నాయకులు ఇరికల్ రెడ్డి డివిజన్ నాయకులు ఏవి రమణ అమర్నాథ్ రెడ్డి సుబ్రమణ్యం రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లికి నిరాకరించిందని యువతి దారుణ హత్య

**టీ మీడియా, ఫిబ్రవరి 8 ,నిర్మల్:** జిల్లాలో గురువారం దారుణం జరిగింది. ఖానాపూర్ పరిధిలోని శివాజీనగర్‌లో నడిరోడ్డుపై ఓ ప్రేమికుడు బరి తెగించాడు. పెళ్లికి నిరాకరించిందని ప్రియురాలిని గొడ్డలితో నరికిచంపాడు. ఈ ఘటనలో మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని, పరిస్థితిని సమీక్షించారు.గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## వరిసాగు పై రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయ అధికారి

**టీ మీడియా, ఫిబ్రవరి 8, ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం కేంద్రంలో వరి పోలలాను సందర్శించి న వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ వారు వరిపొలాలను పరిశీలిస్తు అవగాహన కల్పిస్తూ కాండం తోలుచు పురుగు జింక్ లోపం పరిశీలించంద%శీ% జరిగింది. వారు మాట్లాడుతూ కాండం తోలుచు పురుగు నారు మడి దశలో ఆకు చివరి గుడ్లు పెట్టును గుడ్ల నుండి లార్వలు బయట కి వచ్చి కాండం కింద రంధ్రం చేయడం వల్ల మొగి చన్ని పోవును.. కంకి ఏర్పడే దశలో మొగి పురుగు సోకుతే కంకి తెల్ల పడి గింజ తలు పోవును.జింక్ లోపం వల్ల ఆకుల పై ఇటుక మచ్చలు ఏర్పడును. కాండం తోలుచు పురుగు నివారణకు ఎకరానికి కార్బపు హైడ్రోక్లోరైడ్ 2 గ్రామ్ లీటర్,క్లోరా ట్రాని లిపోపు 80ఎంల్, ఐసోసైసి క్లోసిరం 120ఎంల్, నీటి లో కలపి పిచుకరి చేయాలి.

**జింక్ లోపం నివారణకు :**

జింక్ లోపం నివారణకు చెలామిను జింక్ లీటర్ నీటి లో కలపి పిచుకరి చేయాలనీ రైతులకు అవగహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సుధాటి సంపత్ రావు పెగడపల్లి తిరుపతి, అనవేనా ఓదెలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే వివేక్ కృషితో సింగరేణి ఉద్యోగాలలో స్థానికులకి రిజర్వేషన్

**- రేవంత్ రెడ్డి,వివేక్ వెంకటస్వామిల చిత్రపటాలకు పాలాభిషేకం**

**టీ మీడియా, ఫిబ్రవరి 8 రామకృష్ణాపూర్ :** క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చైర్మన్, వైస్ చైర్మన్ అవిశ్వాస తీర్మానం వీగిపోయి క్యాతనపల్లి మున్సిపాలిటీ ని కాంగ్రెస్ హస్తగతం చేసుకున్న సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో చైర్మన్, వైస్ చైర్మన్ ,కౌన్సిలర్లకు ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కృషి ఫలించి సింగరేణి ఉద్యోగాలు స్థానికులకే 80 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం, సింగరేణిలో 441 కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలను అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు క్యాతనపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు



పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం మున్సిపాలిటీ ఆఫీసులో చైర్మన్, వైస్ చైర్మన్ లకు మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ రఘునాథ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య, ఒడ్నాల శ్రీనివాస్, అబ్దుల్ అజీజ్ ,నీలం శ్రీనివాస్ గౌడ్,ఆకుల రాజన్న, పలిగిరి కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.


Regd. No. 100/20
T MEDIA

**టి మీడియా వారి ముఖ్య సమాచారం**

కేంద్ర ప్రభుత్వ డిజిటల్ మీడియా నిబంధన లు 2021 కీ లోభడి, జి ఎస్ టి లైసెన్సు కూడా కలిగిన, నిబంధనలు మేరకు నడుస్తున్న టి మీడియా (టోటల్ తెలుగు మీడియా) సంస్థ లో పత్రీక ప్రకటన లు (ప్రెస్ నోట్‌లు) ప్రెస్ క్లబ్ ప్రెస్ మీట్లు, అదే విధంగా ఎన్నికల వార్తలు ప్రచురితం, ప్రసారం కోసం నిర్ణిత మొత్తం సర్వీస్ ఛార్జ్‌గా చెల్లించి, బిల్లు తీసుకొగలరని మనవి. మాకు కార్యలయం అద్దె, సిబ్బంది సేవలు, వాహనాల ఇందనం, కంప్యూటర్ లు మాకు కావాల్సిన ఇతర ఏ సేవలు ఉచితంగా పొందడం లేదు. కావునా సహాకారించగలరు.

ఇట్లు :
యాజమాన్యం


## ఘనంగా "బొమ్మల కొలువు"

**టీ మీడియా, ఫిబ్రవరి 8, గోదావరిఖని:** ఆర్ జీవన్ ఏరియా లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో చింతల లక్ష్మి అధ్యక్షతన "బొమ్మల కొలువు"ఇల్లందు క్లబ్బులో గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సతీమణి శారద బలరాం, అలాగే డైరెక్టర్ ఆపరేషన్ అండ్ పా సతీమణి కళ్యాణి శ్రీనివాస్ పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి కొబ్బరికాయలు కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శారద బలరాం మాట్లాడుతూ.. బొమ్మల కొలువులో అయోధ్య శ్రీ రామ మందిర బాల రాముని నిర్మాణం సాంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా ఉన్నాయని అన్నారు. అలాగే పర్ణశాల చుట్టుప్రక్కల పల్లెటూరి వాతావరణం సమ్మక్క, సారక్క సాంస్కృతి అనే వివిధ రకాల బొమ్మలతో పలు



అంశాలపై అవగాహన కలిగేలా బొమ్మలను ఏర్పాటు చేశారు. ఈ బొమ్మల కొలువు నిర్వహించడం వలన అందరికీ శుభం జరుగుతుందని సూచించారు. మొదట వాటర్ ప్లాంటేషన్ పూజ చేసి ప్రారంభించారు. అలాగే బొమ్మల కొలువులో గణపతి దేవునికి మంగళహారతులు ఇచ్చి అందరిమీద కరుణాకటాక్షాలు ఉండాలని కోరారు. ప్రతి ఏటా నిర్వహించే బొమ్మల కొలువు ఎంతో రమ్యంగా ఉంటుందని ఇక్కడి వాతావరణం చూడ చక్కని దృశ్యాలతో ఆకట్టుకునేలా ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం లేడీస్ క్లబ్ సభ్యులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు డాన్సులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్ జీవన్ జీఎం చింతల శ్రీనివాస్ మరియు ఆర్జీ వన్, టు, త్రీ, జిఎంలు వారి సతీమణులు మాలతి సూర్యనారాయణ, అలవేణి సుధాకర్, విజయం వెంకటేశ్వర్లు, ప్రియదర్శిని కెవి రావు, పద్మా వెంకటేశ్వర్లు, లలిత గుప్తా, లేడీస్ క్లబ్ సభ్యులు, చిలక లక్ష్మి, కవిత, రమా, తార ,హేమలత, శ్రీవాణి, కళ్యాణి, లేడీస్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిజీఎంఎస్ కు ఫిర్యాదు

**టీ మీడియా, ఫిబ్రవరి 8 గోదావరిఖని:** ఆర్జి 2 పరిధిలో ఓపెన్ కాస్ట్ 3 బ్లాస్టింగులతో చుట్టుప్రక్కన నివసిస్తున్న ప్రజల ఇళ్లకు పగుళ్లు ఏర్పడుతున్నాయని దుమ్ముదూలితో ప్రజలు రోగాల బారిన పడిఆసుపత్రుల పాలవుతున్నారని, డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ డిజీఎంఎస్ అధికారులకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఫిర్యాదు స్పందించిన డి జి ఎం ఎస్ డిప్యూటీ డైరెక్టర్ వెంకన్న గురువారం గోదావరిఖని



సందర్శించారు. దానికి అనుబంధంగా ఉన్న ఆర్ వి ఆర్ అనే ప్రైవేట్ సంస్థ ఇష్టానుసారంగా భారీ వాహనాలతో దుమ్ముదులు లేపుతూ ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినే విధంగా పనిచేస్తుందని ఆర్వీఆర్ సంస్థ ఒక నియంత సంస్థ అని స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తుందని తెలిపారు. త్వరలో ఓసిపి 3 ప్రాజెక్ట్ మరియు ఆర్ వి ఆర్ సంస్థ పై త్వరలో హైకోర్టును ఆశ్రయిస్తామని దినేష్ పేర్కొన్నారు. అనంతరం డి జి ఎం ఎస్ అధికారి వెంకన్న బ్లాస్టింగ్ల సమయంలో మద్దెల దినేష్, పెద్దెల్లి ప్రకాష్, రేణిగుంట నరేంద్ర, చంద్రశేఖర్, తిరుమల, కరీం, గణేష్, శ్రీనివాస్ తో పాటు కలిసి స్థానిక ఎల్బీ కాలనీ పరిసర ప్రాంతాలలో బ్లాస్టింగ్ల సమయం కొరకు మూడు గంటల 15 నిమిషాలకు బ్లాస్టింగ్ మోతాదు పరికరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేవలం ఈరోజు డీజీఎంఎస్ విచారణకు వస్తున్నారని అసలు బ్లాస్టింగ్లు చేస్తున్నారా లేదా అన్నట్లు ఈరోజు చేశారని విమర్శించారు. ప్రజలు కూడా పెద్ద ఎత్తున ప్రాజెక్టు ఆఫీసర్, అధికారుల ముందు అసహనం వ్యక్తం చేశారు. ఓసిపి 3 వల్ల ఎన్నో నేలమట్టం అవుతున్నాయని రేకులు, గోడలు పగులుతున్నాయని బ్లాస్టింగ్ లో వల్ల రసాయనాలతో కూడిన దుర్వాసన కూడా వస్తుందని వాపోయారు. ఓపెన్ కాస్ట్ 3 బ్లాస్టింగ్లతో దుమ్ము దూళితో ప్రజలు నానా రకాలుగా ఇబ్బందులు పడి రోగాలతో ఇబ్బందులు పడుతున్నారు అని మండిపడ్డారు. బ్లాస్టింగ్ లో ఇలానే జరిపితే మరియు ఆర్ వి ఆర్ సంస్థ నిరుద్యోగులను విమర్శిస్తే, త్వరలో హైకోర్టును ఆశ్రయిస్తామని మద్దెలదినేష్ హెచ్చరించారు.



## శ్రీశైలం డ్యామ్‌ని సందర్శించిన ఎన్డీఎస్ఏ, కేఆర్ఎంబి సభ్యుల బృందం..

**-రిపేర్లకు సూచనలు..**

**టి మీడియా, ఫిబ్రవరి 8,నంద్యాల :**జిల్లా శ్రీశైలం జలాశయం రెండు రోజుల పర్యటనలో భాగంగా ఎన్డిఎస్ఏ చైర్మన్ వివేక్ త్రిపాఠి, సాంకేతిక సభ్యుడు రాకేష్ కశ్యప్, కెఆర్ఎంబి సంబంధించిన 10 మంది బృంద సభ్యులు జలాశయాన్ని సందర్శించారు. ప్రాజెక్ట్ పరిశీలనకు వచ్చిన సభ్యుల బృందానికి డ్యామ్ ఎస్ఈ శ్రీరామచంద్రమూర్తి, పలువురు డ్యామ్ ఇంజనీర్లు స్వాగతం పలికారు. ముఖ్యంగా శ్రీశైలం జలాశయం కెఆర్ఎంబి పరిధిలోకి తీసుకురానున్న నేపథ్యంలో డ్యాం భద్రత, నీటి నిల్వలు వినియోగపై పూర్తిస్థాయిలో నిపుణుల బృందం అధ్యయనం చేస్తుంది. జలాశయం భద్రత, నీటి నిల్వలు, నీటి వినియోగంపై సమగ్రంగా పరిశీలించి జలాశయం వివరాలను డ్యామ్ అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. అలానే 2009 లో జలాశయం వరదలపై అధికారులతో తెలుసుకొని డాయగ్రామ్స్ పరిశీలించారు. అలానే జలాశయం డ్యామ్ గేట్లు, గ్యాలరీ, రోప్స్, డ్యామ్ ముందు ఏర్పడిన ప్లాంజ్ ఫుల్ (పెద్ద గొయ్యి ) గురించి అలానే డ్యామ్ ముందుగల గేట్లను పరిశీలించి అధికారులతో చర్చించారు. డ్యామ్ భద్రత ఎలా పని చేస్తుందని అరా తీశారు పరిశీలన అనంతరం డ్యామ్ అధికారులతో రేపు ఉదయం సమావేశం నిర్వహించనున్నారు.పరిశీలన అనంతరం మీడియాతో మాట్లాడిన ప్రాజెక్టు సిఈ కబీర్ బాషా నేషనల్ జలశక్తి సూచనల మేరకు డ్యాం నేషనల్ సేఫ్టీ అథారిటీ డ్యామ్ పరిశీలనకు వచ్చారని వివేక్, విటల్ ఆధ్వర్యంలో డ్యామును పరిశీలించారని డ్యామ్ స్థితి గతి ఎలా ఉంది ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందన్నారు. ప్లాంజ్ ఫుల్ పరిస్థితి ఎలా ఉంది దానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనేదానిపై పరిశీలన చేశారని ప్లాంజ్ ఫుల్ మరీ లోతుగా గోయి పడకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారని చెప్పారు. అంతేకాదు మూడు గ్యాలరీలు పరిశీలించి వాటి సీపీసీ ఎలా వస్తుంది ఎలా అందజేస్తున్నారని డ్యామ్ గేట్లు ఎలా ఆపరేటింగ్ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.





